IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

https://epaper.suryavastavam.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

బుధవారం | 19 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 15
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


**భారతమాత సేవలో**

భారీ పెట్టుబడులతో యువతరంలో శక్తి సామర్థ్యాలు పెంపొందించడానికి ప్రభుత్వాలు సిద్ధమైనప్పుడే వారు దేశానికి తరగని సంపద కాగలుగుతారు.

– మన్మోహన్ సింగ్.



# డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి ఏపీ సచివాలయానికి పవన్

విజయవాడ, జూన్ 18 (సూర్య వాస్తవం) :ఏపీ సచివాలయానికి చేరుకున్నారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన సచివాలయానికి చేరుకున్న వెంటనే సెక్రటరీలు, పోలీసు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. సచివాలయంలో అడుగు పెట్టిన వెంటనే పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఆ తరువాత సచివాలంలోని తన ఛాంబర్ ను పరిశీలించారు. ఇదిలా ఉంటే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అమరావతి మీదుగా సచివాలయానికి చేరుకునే మార్గం మొత్తం అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెంకటాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్‌లో డిప్యూటీ సీఎం పవన్‌కు ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు అభిమానులు. ఆయన వచ్చే మార్గం మొత్తం పూలబాట పరిచారు. దారిపొడవునా రైతులు, కూటమి నేతలు, జనసైనికులు, వీరమహిళలు పూలు జల్లుతూ స్వాగతం పలికారు. కొందరు పవన్ వీరాభిమానులు పవన్ కోసం ప్రత్యేకంగా భారీ గజమాల సిద్ధం చేశారు.ఎన్నికల ఫలితాలు విడుదలై



డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ తొలిసారి జూన్ 18న ఏపీ రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. అక్కడ తనకు కేటాయించిన చాంబర్ పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలవనున్నారు. 2017 తర్వాత పవన్ సచివాలయానికి రెండవసారి వెళ్లనున్నారు. నాడు ఉద్దానం సమస్యలపై అప్పటి 2లో

# 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

## తొలిరోజు శాసనసభ్యుల ప్రమాణం – 22న స్పీకర్ ఎంపిక ఉండే ఛాన్స్




అమరావతి,జూన్ 18 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశాలు ఈనెల 21, 22 తేదీల్లో జరుగనున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నెల 24 నుంచి జరుగుతాయని ప్రకటించి నప్పటికీని సమావేశాల తేదీని ముందుకు జరిపారు. సమావేశాల మొదటి రోజు కొత్తగా ఎన్నికైన 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం, మరుసటి రోజు శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెండోసారి పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పోటీ చేసి మొదటి సారి అధికారంలో రాగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగా పోటీచేసి ఓడిపోయింది. వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం 175కు 151 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టింది. టీడీపీ 23 స్థానాలతో, జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి రెండో సారి పోటీ చేసి అనూహ్య ఫలితాలను సాధించింది. 164 స్థానాల్లో కూటమి గెలుపొందగా వైసీపీ 11 స్థానాలకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హోదాను కోల్పోయింది.

# అక్రమ కేసులు రద్దు చేయాలి

## – లోకేశ్‌కు సీపీఎస్ ఉద్యోగుల విజ్ఞప్తి



అమరావతి జూన్ 18 (సూర్య వాస్తవం) : మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు నిర్వహిస్తోన్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై తనకు పూర్తిస్థాయి అవగాహన వస్తోందని ఆయన 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. "నా దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాను. మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నా. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు యాక్షన్ ప్లాన్ 2లో

# వైసీపీ నేతల మాటలు నమ్మి ఉద్యోగాలు పోగొట్టుకున్నారు

## –మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి జూన్ 18 (సూర్య వాస్తవం) : ఎన్నికల సమయంలో రాజీనామాలు చేసిన వాలంటీర్లు నేడు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిశారు. పాలకొల్లులో మంత్రిని కలిసిన వాలంటీర్లు... ఎన్నికలకు ముందు వైసీపీ నేతలు తమతో బలవంతంగా రాజీనామాలు చేయించారని వెల్లడించారు. ఉద్యోగాలు కోల్పోయిన తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వాలంటీర్ల విన్నపం పట్ల మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. వైసీపీ నేతల మాటలు నమ్మిన వాలంటీర్లు ఉద్యోగాలు పోగొట్టుకున్నారని వ్యాఖ్యానించారు. నాడు... రాజీనామాలు చేయొద్దు, వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం, జీతాలు కూడా పెంచుతాం అని పదేపదే చెప్పినా తమ మాట వినలేదని రామానాయుడు అన్నారు. కానీ వైసీపీ నేతల మాటలు నమ్మి ఉద్యోగాలు వదులుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని తనను కలిసిన వాలంటీర్లకు హామీ ఇచ్చారు.

# నీట్ వివాదంపై ప్రధాని మౌనంగా ఎందుకున్నారు?




దిల్లీ జూన్ 18 (సూర్య వాస్తవం) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. పరీక్ష పేపర్ లీక్ లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపాం ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు.2024 నీట్ప రీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్‌టీఏ ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

# ఏపీ ఇంటర్ సెకండియర్ రిజల్ట్స్ రిలీజ్



విజయవాడ, జూన్ 18 (సూర్య వాస్తవం) :ఏపీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు మంగళవారం (జూన్ 18) విడుదలయ్యాయి. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ఫలితాలు చూసుకోవచ్చు. ఈ ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు దాదాపు 1.40 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలను జూన్ 26న వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల ఫలితాలను ఇంటర్ బోర్డు ఏప్రిల్ 12న విడుదల చేసింది. ఫలితాలకు సంబంధించి ఇంటర్ జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నుంచి 4,61,273 మంది పరీక్షలకు హాజరుకాగా.. వీరిలో 3,10,875 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి 3,93,757 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 3,06,528 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఇంటర్ ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నుంచి 38,483 మంది పరీక్షలకు హాజరుకాగా.. వీరిలో 23,181 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 60 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి 32,339 మంది

# రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు



విజయవాడ, జూన్ 18 (సూర్య వాస్తవం) :ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. జులై 2 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. జులై 3న ఆ నామినేషన్లను పరిశీలిస్తారు. 5 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి గడువు ఉంటుంది. 12న పోలింగ్ అదే రోజున ఫలితాలను ప్రకటిస్తారు. వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రామచంద్రయ్య ఎన్నికలకు కొన్ని రోజుల ముందు టీడీపీలో చేరారు. వైసీపీ ఫిర్యాదుతో శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు రామచంద్రయ్య అనర్హత వేటు వేశారు. మరో ఎమ్మెల్సీ ఇక్బాల్ కూడా టీడీపీలో చేరారు. ఆయనపై కూడా అనర్హతా వేటు వేశారు. దీంతో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఇటీవలి ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించడంతో రెండు స్థానాలూ టీడీపీకే దక్కనన్నాయి. వైసీపీ పోటీ పెట్టే అవకాశం లేకపోవడంతో.. ఏకగ్రీవం అవుతాయని అంచనా వేస్తున్నారు. రెండు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నందున 175 మంది ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే వైఎస్ఆర్‌సీపీకి పదకొండు మంది ఎమ్మెల్యేలు ఉంటారు. పోటీ చేయడానికి అవసరమైన సభ్యుల బలం కష్టం కాబట్టి.. పోటీ చేయాలనే ఆలోచన చేయరని భావిస్తున్నారు. రాజీనామా చేసిన ఇద్దరూ టీడీపీలో చేరారు. అందుకే టీడీపీ వారిద్దరికీ మళ్లీ చాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికలకు ముందు వీరు పార్టీ మారారని అనర్హతా వేటు వేశారు. ఒక వేళ వేట వేయకపోతే సాంకేతికంగా వీరు వైసీపీ సభ్యులుగా ఉండేవారు. కానీ ముందుగానే అనర్హతా వేటు వేయడంతో ఉపఎన్నికలు వచ్చాయి. వీరిద్దరితో పాటు వంశీ కృష్ణ శ్రీనివాస్, ఇందుకూరి రఘురాజులపైనా అనర్హతా వేటు వేశారు. వీరిలో ఒకరు జనసేన పార్టీలో మరొకరు ఏ పార్టీలోనూ చేరలేదు. రఘురాజు కుటుంబం టీడీపీలో చేరింది. ఇప్పుడు ఈ స్థానాలకూ ఉపఎన్నికలు జరగాల్సి ఉంది. త్వరలో ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉపఎన్నికల నోటిపికేషన్ కూ? వచ్చే అవకాశం ఉంది.

# డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి ఏపీ సచివాలయానికి పవన్

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయి చర్చించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి సచివాలయానికి వెళ్లిన పవన్.. రాష్ట్ర సచివాలయంలోని బ్లాక్–2లో తనకు కేటాయించిన ఛాంబర్‌ని పవన్ పరిశీలించారు. పవన్ కల్యాణ్ సచివాలయంలో తనకు కేటాయించిన చాంబర్‌ను పరిశీలించారు. అంతకు ముందు విజయవాడలో తన క్యాంపు కార్యాలయన్ని పరిశీలించారు. తన కార్యాలయంలోనే ఆయన మంత్రిగా బాధ్యతలను చేపట్టనున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత వరుసగా సమీక్షా సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అంతకు ముందు పవన్ కల్యాణ్ ర్యాలీగా సచివాలయానికి వచ్చారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి రావడంతో అమరావతి రైతులు ఘనస్వాగతం పలికారు. సీడ్ యాక్సెస్ రోడ్ మొత్తం పూలు చల్లుతూ స్వాగతం పలికారు. పలు చోట్ల గ్రామస్తులు ఆయనపై పూలవర్షం కురిపించారు. పవన్ కల్యాణ్ వెంట జనసేన పార్టీకి చెందిన మరో ఇద్దరు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. వారు ఇప్పటికే తమకు కేటాయించిన శాఖల బాధ్యతలను తీసుకున్నారు. పవన్ చంద్రబాబు మధ్య రాష్ట్రంలో రాజకీయంగా, పాలనా పరంగా ఎదురు కానున్న సవాళ్ల గురించి చర్చ జరిగినట్లుగా తెలస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ సందర్శన..అక్కడి పరిస్థితుల్ని చంద్రబాబు పవన్ కల్యాణ్‌కు వివరించారు. పోలవరం పూర్తి చేయాలంటే ఎంతో కష్టపడాల్సి ఉందని చెప్పినట్లుగా తెలుస్తోంది. మరో వైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా చర్చించు. అసెంబ్లిలో ప్రతీ విభాగానికి సంబంధించిన శ్వేతపత్రం ప్రకటించాలని ఇప్పటికే నిర్ణయించారు. అప్పుల విషయంలో ఒక్క చిన్న తప్పు లేకుండా మొత్తం ప్రజల ముందు పెట్టాలని అనుకుంటున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రిగా పవన్ బాధ్యతలు స్వీకరించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అంతకంటే ముందు పవన్ కల్యాణ్‌కు జ ప్లేస్ కేటగిరి, ఎస్కార్ట్ సెక్యూరిటీ పెంచింది ప్రభుత్వం. అలాగే బులెట్ ప్రూఫ్ కారును కూడా కేటాయించింది. మొదటి సారి డిప్యూటీ సీఎం హోదాలో వస్తున్న పవన్ కల్యాణ్‌కు భారీ మానవహారంతో ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అమరావతి రైతులు. మరోవైపు.. డిప్యూటీ సీఎం పవన్‌కు భద్రత పెంచింది ప్రభుత్వం. జ ప్లస్ సెక్యూరిటీతో పాటు.. బులెట్ ప్రూఫ్ కార్‌ను పవన్‌కు కేటాయించింది ప్రభుత్వం. బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారు పవన్. కాసేపట్లో గన్నవరం చేరుకోనున్న పవన్ కల్యాణ్ విజయవాడలో డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్ పరిశీలించనున్నారు. విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్ పవన్‌కు కేటాయించారు. తర్వాత మంగళగిరి పార్టీ ఆఫీస్‌కు చేరుకోనున్నారు. మధ్యాహ్నం సచివాలయానికి సచివాలయానికి చేరుకుని రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించనున్నారు.డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న పవన్ కల్యాణ్‌కు జ ప్లేస్ కేటగిరి, ఎసకర్ట్ సెక్యూరిటీ పెంచింది ప్రభుత్వం. అలాగే బులెట్ ప్రూఫ్ కారును కూడా కేటాయించనుంది. ఉదయం 9.45 గంటలకు హైదరాబాద్ నుంచి గన్నవరం చేసుకోనున్న పవన్..10.30 గంటల మధ్య విజయవాడలోని డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌కు చేరుకోనున్నారు.

## అక్రమ కేసులు రద్దు చేయాలి

సిద్ధం చేసుకుంటున్నా" అని పోస్టు పెట్టారు. ప్రజా సమస్యలు తెలుసుకుని అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేశ్ చేపట్టిన 'ప్రజాదర్బార్' మంగళగిరి ప్రజలకు సాంత్వన కలిగిస్తోంది. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన వారికి ఆయన భరోసా కల్పిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలతో పాటు పలువురు ఉద్యోగులు, మీ సేవ నిర్వాహకులు వచ్చారు. తమకు న్యాయం చేయాలని మీసేవ నిర్వాహకులు కోరారు. గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఆయా శాఖలకు పంపించేందుకు లోకేశ్ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. వారి ద్వారా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

# పవిత్ర గౌడకి తీవ్ర అస్వస్థత..

## హుటాహుటిన హాస్పిటల్ కి తరలింపు!

బెంగళూరు,జూన్ 18 (సూర్య వాస్తవం) : రేణుకా స్వామి హత్య కేసులో అరెస్టయిన నటుడు దర్శన్ ప్రియురాలు పవిత్ర గౌడ తీవ్ర అస్వస్థతకు గురై బెంగళూరులోని ఆసుపత్రిలో చేరారు. హత్య కేసులో ఏ1గా ఉన్న పవిత్ర గౌడ వారం రోజులకు పైగా పోలీసుల కస్టడీలో ఉన్నారు. ప్రతిరోజూ ఉదయం పోలీస్ స్టేషన్‌లో విచారణ అనంతరం నిమ్హాన్స్‌లోని మహిళా సౌకర్యాల కేంద్రంలో ఆమెను ఉంచుతున్నారు. ఆదివారం రోజంతా ఆర్ఆర్ నగర్ ఇంటి వద్ద పోలీసులు విచారణ నిర్వహించగా, అనంతరం పవిత్ర అలసిపోయింది. ఇక మంగళవారం ఉదయం పవిత్ర గౌడ తనకు బాలేదని చెప్పడంతో చికిత్స నిమిత్తం బెంగళూరులోని ప్రభుత్వాసుపత్రిలో చేరారు.జూన్ 8న రేణుకాస్వామి హత్యకు గురికాగా, జూన్ 10న (సోమవారం) నటుడు దర్శన్, అతని ప్రియురాలు పవిత్ర గౌడను అరెస్టు చేశారు. ఆమె వరుసగా 9 రోజులు పోలీసు కస్టడీలో ఉన్నారు. అన్నపూర్ణేశ్వరి నగర్ లోని పోలీస్ స్టేషన్ సెల్‌లో దర్శన్‌తో పాటు ఇతర నిందితులందరినీ పోలీసులు విచారిస్తున్నారు. మహిళా నిందితురాలు పవిత్రను మాత్రమే మహిళా సాంత్వన కేంద్రంలో ఉంచారు. ఇక మరోపక్క దర్శన్ ఫాంహౌస్ మేనేజర్ శ్రీధర్ (39 ఏళ్లు) ఏప్రిల్ 16న ఆత్మహత్య చేసుకున్నాడు. బెంగళూరులోని అనేకల్ సమీపంలోని దర్శన్ ఫామ్‌హౌస్ పక్కన బండరాళ్ల మధ్య శ్రీధర్ మృతదేహం లభ్యమైంది. శ్రీధర్ విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేసు ఇంకా విచారణలో ఉంది.

# జమ్మూకశ్మీర్‌లోని పూంచ్‌లో ఎన్‌కౌంటర్

పూంచ్,జూన్ 18 (సూర్య వాస్తవం) :జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో భద్రతా బలగాలు–ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతున్నట్లు సమాచారం అందుతుంది. ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసుల బృందంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు సమాచారం. దీంతో.. వెంటనే అదనపు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. పూంచ్ ప్రాంతంలో ఇద్దరు టెర్రరిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతానికి అదనపు బలగాలను పంపించామని.. ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారని అధికారులు చెబుతున్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో జమ్మూ కాశ్మీర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ బృందంపై కాల్పులు జరిపినట్లు సోర్సెస్ చెబుతున్నాయి. అనంతరం ఉగ్రవాదుల ఆచూకీ కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 9 తర్వాత జమ్మూ ప్రాంతంలో ఇది ఆరో ఉగ్రవాద ఘటన. జూన్ 9న.. ఉగ్రవాదులు యాత్రికుల బస్సుపై దాడి చేశారు. ఈ దాడిలో 9 మంది యాత్రికులు మరణించారు. 41 మంది గాయపడ్డారు. ఇండియా టుడే, న్యూఢిల్లీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ సంకలనం చేసిన డేటా ప్రకారం.. జనవరి 2023 నుండి జమ్మూ ప్రాంతంలో 29 ఉగ్రవాద సంఘటనలలో 42 మంది పౌరులు, భద్రతా దళ సిబ్బంది మరణించారు. ఇది జనవరి 2023 నుండి కాశ్మీర్ డివిజన్‌లో సంభవించిన మరణాల సంఖ్య కంటే దాదాపు రెట్టింపు. 2024 జూన్ 13 వరకు కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, కుల్గాం, పుల్వామా మరియు షోపియాన్ జిల్లాల్లో జరిగిన ఉగ్రవాద దాడుల్లో 24 మంది పౌరులు, భద్రతా సిబ్బంది మరణించినట్లు యొక్క దక్షిణాసియా ఉగ్రవాద పోర్టల్ చూపిస్తుంది.

## ప్రజాస్వామ్యంలో విపక్షం బలంగా ఉండాలి

యాదగిరిగుట్ట, (సూర్య వాస్తవం) : ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బలంగా ఉంటేనే పాలన సక్రమంగా ఉంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. విపక్షం బలంగా ఉండాలని సిపిఐ బలంగా కోరుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ తనవంతుగా విపక్ష పాత్రను సమర్థంగా నిర్వహించాల్సి ఉందని కూనంనేని సాంబశివరావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బతికే ఉండాలని వ్యాఖ్యానించారు. యాదగిరిగుట్టలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని కాపాడుకునేందుకు కేసీఆర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పార్టీల సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగించాలని కోరారు. ప్రభుత్వంలో భాగమైనా ఉద్యమాలు, పోరాటాలు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తి కాదని, పదవి కోసం దిగజారే వ్యక్తి అని కూనంనేని విమర్శించారు. దేశంలో 400 సీట్ల వస్తాయని చెప్పిన ఆయనకు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని, అధికారం కోల్పోయే దశకు బీజేపీ పార్టీ చేరిందని చెప్పారు.

# హరీష్‌ను కెసిఆరే కాదు... ప్రజలు కూడా నమ్మరు

## –ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శలు

యాదగిరిగుట్ట,జూన్ 18 (సూర్య వాస్తవం) :: బీఆర్ఎస్ నాయకులు చేసిన పాపాలని కడుక్కుంటూ.. ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు గతంలోనే తెలంగాణా ప్రజలను మోసం చేసినట్లు మళ్ళీ చేస్తా అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. నువ్వు పొర్లు దండాలు పెట్టిన మీ మామ నిన్న పార్టీ అధ్యక్షుడు నీ చేయరని, సలహాలు,సూచనలు చేయండి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మీ పార్టీ నీ బీజేపీ లో మెర్జ్ చేయడం తప్ప, బీఆర్ఎస్ బతికే పరిస్థితి లేదన్నారు బీర్ల ఐలయ్య. ఆగస్టు 15 లోపు,ఋణ మాఫీ చేయడానికి అధికారులు సిద్ధం చేస్తున్నారని, తెలంగాణా రాష్ట్రం లో ప్రజా పాలనా కోరుకొని కాంగ్రెస్ కి పట్టం కట్టారని ఆయన మండిపడ్డారు. హరీష్ రావు మాటల తీరు చూసి ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారని, బీఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు ఇంట్లో కూర్చో పెట్టిన బుద్ధి రావట్లేదని, ప్రజలు ప్రతి పక్ష హోదా లో మిమ్మల్ని కూర్చొపెట్టిన ఇంకా సిగ్గు వస్తలేదన్నారు బీర్ల ఐలయ్య. మీరు చేసే చౌక బారు విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని, మీరు రోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడకపోతే మీ మామ ఏమైనా అనుకుంటారని మీడియా ముందుకు వచ్చి ప్రభుత్వం మీద బురద జల్లే మాటలు మాట్లాడుతున్నారా అని ఆయన మండిపడ్డారు. గెలిచిన 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి,టబఞ నోటిఫికేషన్,గ్రూప్స్ నోటిఫికేషన్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

- రూ.133.50 కోట్లు విడుదలకు సమ్మతి
- వ్యవసాయశ్శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,జూన్ 18 (సూర్య వాస్తవం) : రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ,వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు ఇస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. 2023–24 సం.కి గాను 59,261 ఎకరాలు కొత్తగా ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగింది. 2023–24 సం.కి గాను ఆయిల్ పామ్ సాగు పథకం కింద, కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లను విడుదల చేయడం జరిగింది. దీనికి రూ.53.40 కోట్ల రాష్ట్ర వాటా కలుపుకుని మొత్తం రూ.133.50 కోట్లు విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తంలో 2023–24 సం.లో కేవలం రూ.32.72 కోట్లు మాత్రమే విడుదల చేయగా, వివిధ కారణాల చేత రూ.100.76 కోట్లు పెండింగ్ లో పెట్టడం జరిగింది. దీని వలన ఉద్యాన శాఖ, రైతులకు మరియు ఆయిల్ పామ్/ డ్రిప్ కంపెనీలకు, సకాలంలో బకాయిలు విడుదల చేయడం వీలుపడలేదు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రి చొరవతో, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టిలోకి ఆయిల్ పామ్ రైతుల మరియు కంపెనీల ఇబ్బందులను తీసుకురాగ, పెండింగ్ లో వున్న రూ.100.76 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని 2–3 రోజులలో ఆయిల్ పామ్ తోటల నిర్వహణ, అంతర పంటల సాగుకు సంబందించిన రాయితీలను, రైతుల ఖాతాలలో జమ చేయుటకు ఉద్యానశాఖ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.ఇదే విధంగా, 2022–23 సం. నుండి విడుదల కావలసివున్న సూక్ష్మ సేద్యానికి సంబందించి, రూ.55.36 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని అయిల్ పామ్, ఇతర పంటలలో డ్రిప్ పరికరాలను రైతు పంట పొలంలో అమర్చిన సూక్ష్మ సేద్య కంపనీలకు పెండింగ్ లో ఊన్న బకాయిలుగాను విడుదల చేయడం జరిగింది. బకాయిలు విడుదలైనందువలన 2024–25 సంవత్సరానికి గాను నిర్దేశిరచిన లక్ష్యాన్ని చేరుకొనేవిధంగా రైతులను ఆయిల్ పామ్ చేపట్టుటకు ప్రొత్సహించవలసిందిగా ఉద్యాన అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు

- అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు
- క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు
- అధికారులపై కఠిన చర్యలు: సింగరేణిసిఏండీ.ఎన్.బలరామ్



గోదావరిఖని జూన్ 18 (సూర్య వాస్తవం) : భూ గర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి. కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే. సీఎండీ.ఎన్.బలరామ్ స్పష్టీకరణ చేశారు.సింగరేణి భవన్,జూన్ 18, 2024. సింగరేణి లో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్. మరియు ఎండీ ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు,అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు.గనులు,కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు.అలాగే భూ గర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.సింగరేణిలోఉద్యోగులు,అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని..దీనిపై ఆయా ఏరియాజీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.లంచ్ బ్రేక్ లోచాలా మంది మూడుగంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు. ఫైళ్లు పెండింగ్ లోఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు.దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలుతెప్పించుకున్నారు. గతంలో సింగరేణి ఆసుపత్రులలో,డిస్పెన్సరీలలో వైద్యులు,సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనాకఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని స్పష్టం చేశారు.సింగరేణిలోని ప్రతి ఉద్యోగి,అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని,డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని,పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలోఎంతటి పెద్ద వారైనా,పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని..వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు,అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు.అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరుఏదో ఒక కారణం చూపి.తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం,బయటికి వెళ్లడం,కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘావిభాగం నుంచి ఎప్పటికప్పుడునివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలోభాగంగాఇతర రంగాల్లోకిఅడుగులు పెడుతోందని..కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులోఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై మరో పోరాటం

## –రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు

ఖమ్మం, (సూర్య వాస్తవం) : సమస్యల సాధన కోసం జర్నలిస్టులు మరో పోరాటానికి సిద్దం కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం,క్రిడిటేషన్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఫండ్, జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధన కోసం జర్నలిస్టులు పోరాటం చేయాల్సిందేనని అన్నారు. పోరాడకుండా సమస్యలు పరిష్కారం కావన్నారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఖమ్మంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అల్లం నారాయణ మాట్లాడుతూ... టీజేఎఫ్ ఒక చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. గతంలో ప్రపంచంలోనే మరే దేశంలోనూ ఇలాంటి చరిత్ర నిర్మించబడలేదని అన్నారు. ఇప్పటివరకు జర్నలిస్టుల స్వేచ్ఛ, అణచివేత నిర్బంధం హక్కుల సాధన కోసం జరిగిన జర్నలిస్టు ఉద్యమాల్ని చూశామనీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచంలోనే మరెక్కడ లేని విధంగా ఒక రాష్ట్ర ప్రజల అస్తిత్వం కోసం పోరు సలిపిన ఘనమైన చరిత్ర టీజేఎఫ్ జర్నలిస్టులదేనని అల్లం నారాయణ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహోన్నతంగా సాగించిన ఉద్యమం టీజేఎఫ్ జర్నలిస్టులకే దక్కుతుందని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో చలనశీలంగా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకుల మధ్య నిర్మించిన ఒక వీరోచిత పోరాట చరిత్ర టీజేఎస్‌దేనని అన్నారు. మన జర్నలిస్టులు ఒక చరిత్ర నిర్మాతలని ఆయన అన్నారు. మన యూనియన్ వెనుక ఒక సుదీర్ఘమైన పోరాట చరిత్ర ఉందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాల చరిత్రలో పదివేల మందితో ఒక మహాసభ నిర్వహించిన ఘనమైన చరిత్ర మనదేనన్నారు. సభలో పాల్గొన్న 10వేల మంది ప్రజలు కాదని కలం కార్మికులని అంతమంది జర్నలిస్టులతో పోరాడి నిర్మించిన యూనియన్ మనదేనన్నారు. ఢిల్లీలో 2వేల మందితో ధర్నా నిర్వహించి సరికొత్త జర్నలిస్టు ఉద్యమాలకు ఊపిరి ఊదామని అల్లం నారాయణ స్పష్టం చేశారు. ఇంత పెద్ద విజయం సాధించిన యూనియన్ చరిత్ర వెనుక గ్రామీణ ప్రాంత విలేకరులదే ప్రధాన పాత్రని అన్నారు. ఒక వైపు తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడుతూనే, మరోవైపు ప్రతిపక్ష పాత్ర పోషించామన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం రాష్ట్ర సాధనలో తమ పదవులకు రాజీనామా చేయని నాయకుల ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహించి వారిని పదవులకు రాజీనామా చేయించిన చరిత్ర కూడా మనదేనన్నారు. కడుపు కొట్టుకొని మన సమస్యలను వదిలి రాష్ట్ర సమస్యలపై పోరాడిన చరిత్ర ప్రస్తుతం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, జర్నలిస్ట్ సంక్షేమ నిధి, అక్రిడిటేషన్లు ఈ నాలుగు అంశాలపై మరో చరిత్రకు, మరో పోరాటానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.తాను మీడియా అకాడమీ చైర్మన్‌గా ఉన్న సమయంలో 100 కోట్లతో జర్నలిస్ట్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకున్నామని రూ.15 కోట్లతో మీడియా అకాడమీ భవనం నిర్మించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా జీవో జారీ చేసి కేటాయించిన 26 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టులకు పంచేంతవరకు ఉద్యమించాల్సిందనని అల్లం నారాయణ అన్నారు. రెండు రోజుల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇచ్చి జర్నలిస్టుల పక్షాన కృషిచేసిన ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రత్యేక చొరవను ఈ సందర్భంగా అల్లం నారాయణ కొనియాడారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు మాట్లాడుతూ...కేవలం సమావేశం ఉందని పిలుపునిచ్చిన 24 గంటల వ్యవధిలో ఇంతమందిజర్నలిస్టులను సమావేశపరిచిన ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులను కొనియాడారు. జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మారుతి సాగర్ రావు అన్నారు. ఇండ్ల స్థలాల సాధనకు రాష్ట్ర కమిటీ నుండి వచ్చి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఉద్యమంలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ అర్బన్ ఈ మూడు ప్రాంతాల్లో ఇండ్ల స్థలాల పంపిణీలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఖమ్మం జిల్లాలో యూనియన్ బలంగా నిచేస్తుందన్నారు.

# వంగవీటి రాధాకు కీలక బాధ్యతలు

- ఎమ్మెల్సీ చేసి మంత్రి చేసే యోచన
- రాధాకు మంత్రి పదవి దక్కే అవకాశాలు
- వంగవీటి రాధాకు బంపర్ ఆఫర్..?



అమరావతీ, సూర్యా వాస్తవం: వంగవీటి రంగ తనయుడుగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన వంగవీటి రాధా ఎందుకనో అనుకున్నంత సక్సెస్ కాలేకపోయారు. 2004లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రాధా అదే చివరిసారి కావడం కూడా విశేషం. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం తరుపున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం జగన్ నేతృత్వంలోని వైసీపీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి ఫలితం దక్కలేదు. ఇక 2019 ఎన్నికల ముందు జగన్‌తో విభేదించి టీడీపీ చేరారు. అల్లు అర్జున్ పవన్ మధ్య విభేదాలకు కారణం అతడే.? బయటకొచ్చిన అసలు నిజం 2019 ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేయడానికి రాధాకు అవకాశం దక్కలేదు. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా రాధాకు మొండిచేయి ఎదురైంది. టీడీపీలో టికెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వంగవీటి రాధాకు నిరాశ ఎదురైంది. విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గంలో రాధాకు టికెట్ కేటాయిస్తారని ఆయన అనుచరులు భావించారు. అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో రాధాను పక్కన పెట్టి వేరే అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబుపై వీరాభిమానం.. ఆయన సీఎం అయ్యాకే.. ఐదేళ్ళ తర్వాత తిరికి సొంతూరికి వచ్చిన మహిళ పవర్ కమీషన్ అందుకే.. కేసీఆర్ ను అరెస్ట్ చెయ్యాలని వాళ్లకు తొందర!! రాధాకు మరోసారి మొండిచేయి ఎదురైంది. దీంతో ఆయన టీడీపీని వీడుతున్నారనే ప్రచారం జరిగింది. అయితే ఆయన టీడీపీలోనే ఉంటూ కూటమి నేతల తరుఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా వైసీపీ ఓటమే లక్ష్యంగా ఆయన పని చేశారు. కాపులు అధిక సంఖ్యలో ఉండే నియోజకవర్గాల్లో వంగవీటి రాధా ప్రభావం అధికంగా కనిపించింది. వంగవీటి రాధా తండ్రి వంగవీటి రంగను కాపులు తమ దైవంగా కొలుస్తారు. దీంతో కాపు ఓట్లను కూటమి వైపు మలచడంలో వంగవీటి రాధా ఎన్నికల ప్రచారం బాగా ఉపయోగపడింది. అయితే కూటమి విజయం సాధించిన తర్వాత వంగవీటి రాధా ఊసే ఎత్తెడం లేదు. ఇటు రాధా కూడా బయటకు వచ్చి పెద్దగా హడావిడి చేసింది లేదు. అయితే వంగవీటి రాధాకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి చేసే యోచనలో ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం శాసన మండలిలో నాలుగు ఖాళీలు ఉన్నాయి. వాటిలో ఒకటి రాధాకు కేటాయించి ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. అందుకే తొలుత 25 మందితో మంత్రివర్గాన్ని భర్తీ చేయాలని భావించినప్పటికి రాధా కోసం ఆ మంత్రి పదవిని భర్తీ చేయకుండా ఉంచారని సమాచారం. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బీసీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చారు. కాపుల కోటాలో ఇవ్వాలంటే కచ్చితంగా రాధాకు మంత్రి పదవి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే ఓ క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# ఓటమిపై కాంగ్రెస్ పోస్టుమార్టమ్

## నేటినుంచి వరుసగా సమీక్షలు చేపట్టనున్న షర్మిల



అమరావతి,జూన్ 18 (సూర్య వాస్తవం) : ఏఐసీసీ అగ్రనేతలను ఢిల్లీలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సోమవారం కలిశారు. ఏపీ రాజకీయాలు, పార్టీ భవిష్యత్తు ప్రణాళికపై చర్చించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం నుంచి విజయవాడలో మూడు రోజుల పాటు పార్టీ కార్యక్రమాలపై కేడర్‌కు షర్మిల దిశానిర్దేశం చేస్తారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్ర రత్న భవన్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు మీడియా సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలో ఏపీ ఎన్నికల ఫలితాలు, పలు కీలక అంశాలపై షర్మిల మాట్లాడుతారు. ఎల్లుండి నుంచి రెండు రోజుల పాటు పార్లమెంట్ వారీగా ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులతో షర్మిల రివ్యూ మీటింగ్స్ నిర్వహిస్తారు. నెల 20 వ తేదీన కడప, కర్నూల్, నంద్యాల, అనంతపురం, హిందూపూర్, నెల్లూర్, ఒంగోల్, నరసరావుపేట, బాపట్ల, గుంటూరు, మచిలీపట్నం, ఏలూరు, నర్సాపూరం, రాజమండ్రి, తిరుపతి, చిత్తూరు, రాజంపేట నాయకులతో సమావేశమై ఆయ జిల్లాల్లో పార్టీ పరిస్థితుల గురించి చర్చించనున్నారు. ఆయా జిల్లాల్లో పార్టీని బలోపేతం దిశగా పార్టీ శ్రేణులకు సలహాలు, సూచనలు ఇస్తారు. ఈ నెల 21న అరకు, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, అమలాపురం, విజయవాడ పార్లమెంటు వారీగా షర్మిల రివ్యూ నిర్వహిస్తారు. ఈ సమావేశాలకు జిల్లాల అధ్యక్షులు, కీలక నేతలు హాజరు కావాలని ఏపీ కాంగ్రెస్ హై కమాండ్ సూచించింది.

# రోడ్డు నిర్మాణంలో హడావిడి పనులు

## తాజాగా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అయ్యన్న

అమరావతి,జూన్ 18 (సూర్య వాస్తవం) : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఆరిలోవ అటవీ ప్రాంతంలోని ఆర్ అండ్ బీ రోడ్డును నర్సీపట్నం ఎమ్మెల్యే అయ్యన్న పాత్రుడు అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికలకు ముందు హడావిడి చేసి పనులు మొదలు పెట్టి, తరువాత ఎందుకు నిలిపివేసారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వర్టులు కట్టకుండా తారు రోడ్డు వేయడం ఏంటని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించలేదని బెర్మ్ వేసే సమయంలో 10 టన్నుల బరువు గల రోలర్‌తో తొక్కించకుండా కేవలం 3 టన్నుల కెపాసిటీ కలిగిన రోలర్ తో రోడ్డు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వర్టు, బ్రిడ్జిలు కట్టకుండా అర్ధరాత్రి సమయంలో తారు రోడ్డు వేయడమేంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. క్వాలిటీ కంట్రోల్ కి రిపోర్టు ఇవ్వకపోవడంపై అధికారులపై సీరియస్ అయ్యారు. కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, ఈ రోడ్డుకు బిల్లు మంజూరు చేస్తే ఊరుకునేది లేదని ఆయన అధికారులకు హుకుం జారీ చేశారు. తప్పు చేసిన అధికారులు శిక్ష అనుభవించవలసిందే అని అన్నారు. నర్సీపట్నం అబిడ్ సెంటర్ ప్రధాన రహదారి వెడల్పు పనులపై కూడా ఆయన పరిశీలన చేశారు. ఈ సమయంలో ఆర్ అండ్ బీ, మునిసిపల్ అధికారులను పరుగులు పెట్టించారు. ఎమ్మెల్యే అయ్యన్న పాత్రుడు పలు కీలక ప్రశ్నలు సంధించారు. ఆర్ అండ్ బి పరిధిలో ఉన్న రోడ్లను మునిసిపల్ అధికారులు ఏ విధంగా వేస్తారు. గత ప్రభుత్వంలో రూల్స్‌కు వ్యతిరేకంగా ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారుల పనితీరు ఎలా కొనసాగింది? ఆర్ అండ్ బి ఆస్తులపై మున్సిపల్ కమిషనర్ పెత్తనం ఏంటి? క్వాలిటీ కంట్రోల్ చెకప్ చేయకుండా బిల్లులు ఎలా రిలీజ్ చేస్తున్నారు? అని ప్రశ్నించారు. అవినీతి, పనుల నాణ్యత లేమి, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రమైన విమర్శలు చేశారు.

# నేడు వైసిపి విస్తృతస్థాయి సమావేశం

## తాడేపల్లి వేదికగా పార్టీ ఓటమిపై పోస్ట్‌మార్టమ్



అమరావతి,జూన్ 18 (సూర్య వాస్తవం) : అఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసీపీ..తాజా పరిస్థితిపై పోస్టుమార్టం మొదలుపెట్టింది. తమదే అధికారమని, విశాఖలోనే ప్రమాణం జగన్ కుండబద్దలు కొట్టి చెప్పారు. లక్షల కోట్లు అప్పులు చేసి, ప్రజల ఖాతాల్లో వేసినా ప్రజలు నమ్మలేదు. ఈ క్రమంలో వరుస సమావేశాలతో తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో జగన్ బిజిబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం అవుతున్నా రు. ఈ నెల 19న బుధవారం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కూడా క్యాంప్ ఆఫీస్ వేదిక కానుంది. ఈ కీలక సమావేశానికి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలతో పాటు, ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు అందర్నీ హైకమాండ్ ఆహ్వానించింది. వీరితో పాటు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీచేసిన అభ్య ర్థులను కూడా ఆహ్వాని స్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సమావేశంలో వైఎస్ జగన్ పరాజయానికి కారణాలను సమీక్షించనున్నారు. ఎవరెవ రు ఎటు అడుగులు వేస్తారనే విషయంపై పూర్తి స్పష్టత కూడా రానుంది. అయితే ఎవరున్నా, లేకున్నా.. జీరోతోనే వైసీపీ మొదలైందన్న విషయాన్ని వైసీపీ నేతలు కొందరు గుర్తు చేస్తూ, సోషల్ మీడియాలో చెప్పుకుంటున్న పరిస్థితి. అసలే ప్రతిపక్ష హోదా లేదు.. ఇక ఉన్న ఎమ్మెల్యేల్లో ఎవరైనా జంప్ అయితే ఏంటి పరిస్థితి..? అనేదానిపై ఒకింత గందరగోళంగానే ఉందని తెలుస్తోంది. ఎంత మంది జగన్‌తో ఉన్నారనే దానిపై సమావేశాల తరవాత పూర్తి స్పష్టత వచ్చేయనుందన్న మాట. వాస్తవానికి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు టీడీపీతో, ఒకరిద్దరు ఎంపీలు బీజేపీలోకి టచ్‌లోకి వెళ్లినట్లుగా వార్తలు గుప్పుమం టున్నాయి. రెండు మూడ్రోజులుగా మీడియాలో, సోషల్ మీడియాలో జంపింగ్‌లపై హడావుడి జరుగుతున్నప్పటికీ ఎక్కడా స్పందించిన దాఖలాల్లేవ్.. కనీసం ఖండిం చిన పరిస్థితులు కూడా లేవు. మరి మౌనానికి అర్థం అంగీకారమేనా లేదా అన్నది.. బుధవారంతో తేలిపోనుంది. ఇదంతా ఒక ఎత్తయితే తన హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణల కు రంగం సిద్ధం చేస్తోంది. తాడేపల్లి ప్యాలెస్‌కు ఫర్నీచర్ కొనుగోళ్లు మొదలు, రుషికొండలో భవనాల నిర్మాణం వరకు అన్నింటిపైనా విచారణ సాగేలా ఉంది. వీటిపై జగన్ సమాధానం సిద్ధం చేసుకో బోతున్నారు. మరోవైపు 24 నుంచి అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం పైనా జగన్ పార్టీ ఎమ్మెల్యేలతో చర్చించే అవకాశం ఉంది.

# అమరావతి

## గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మంత్రులు



విజయవాడ, సూర్యా వాస్తవం: నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ ని మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ గనుల భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర వారి స్వగృహమునందు ఆమెను పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వరమ్మ ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశం చేసిన హోంమంత్రి



అమరావతీ, సూర్యావాస్తావం: విజయవాడలోని కొత్త ఇంట్లోకి హోం మంత్రి వంగలపూడి అనిత గృహ ప్రవేశం చేశారు. కొత్త ఆటోనగర్లోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కు చెందిన నాలుగు అంతస్తుల భవనాన్నే.. ఇకపై హోంమంత్రి తమ నివాసంగా నిర్ణయించుకున్నారు. ఆమె కుమార్తెతో కలిసి పూజాకార్యక్రమాలు నిర్వహించి గృహ ప్రవేశం చేశారు. ఇకపై హోంమంత్రి క్యాంప్ ఆఫీస్ గాను ఇదే భవనంని మంత్రి వంగలపూడి అనిత వినియోగించనున్నారు.

# ఎవ్వరికి అర్థం కాని సబ్జెక్ట్.. పోలవరం

విజయవాడ, జూన్ 18 (సూర్య వాస్తవం) : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును సోమవరం సందర్శించారు. ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని, తిరిగి దారిలోకి తెచ్చి, పోలవరం పూర్తి చేయాలంటే మరో నాలుగు సీజన్లు పడుతుందని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. ఏపీ నీటిపారుదలశాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పోలవం ప్రాజెక్ట్ చాలా కాంప్లికేటెడ్ విషయం, దాని గురించి ఎవరికి అర్థం కాదన్నారు. ఎందుకంటే పోలవరం తనకు కూడా అర్థం కాలేదు అన్నారు అంబటి రాంబాబు. పోలవరం ప్రాజెక్టును పలుమార్లు సందర్శించి, సంబంధిత శాఖ అధికారులతో ఎన్నోసార్లు సుదీర్ఘంగా చర్చలు జరిపిన తరువాత ఓ విషయం అర్థమైందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తయ్యే ప్రాజెక్టు కాదని చెప్పిన తొలి వ్యక్తిని తానేనని ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. చంద్రబాబు ఇదే విషయాన్ని చెప్పారని, ఇందులో కొత్తదనం ఏముందని ఏపీ ప్రభుత్వాన్ని, టీడీపీ నేతలను ప్రశ్నించారు. 2019కు ముందు చంద్రబాబు ప్రభుత్వం చేసిన తప్పిదం కారణంగానే పోలవరం నేటికి పూర్తి కావడం లేదని మరో సంచలనానికి తెరలేపారు. పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబు, ఆయనకు సంబంధించిన మీడియా దుష్ప్రచారం చేస్తోందని, కానీ ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టును జగన్ కాంప్లికేటెడ్ చేశాడు, నాశనం చేశాడని, పోలవరం పూర్తి చేయాలంటే ఇంకా నాలుగేళ్లు పడుతుందని చంద్రబాబు చెప్పారని అంబటి రాంబాబు గుర్తుచేశారు. 2019కి ముందు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి అసెంబ్లీ ఎన్నికలు వెళ్తాని చంద్రబాబు ప్రభుత్వం చెప్పింది. అదే విధంగా 2022లో ప్రాజెక్టు పూర్తిచేసి ఎన్నికలు వెళ్తామని మేం చెప్పాం. కానీ పోలవరంపై పూర్తి స్థాయిలో సమీక్ష చేసి, నివేదికల అనంతరం ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తయ్యేది కాదని తాను చెప్పినట్లు అంబటి పేర్కొన్నారు.

## అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

మచిలీపట్నం జూన్ 18 (సూర్య వాస్తవం) : జిల్లాలో వివిధ మున్సిపాలిటీలలో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ బంగ్లా నుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన భవనాల్లో సచివాలయాలు ఉంటే, వాటిని అనువైన ప్రదేశానికి షిఫ్ట్ చేయడానికి చర్యలు తీసుకోవాలని, వాటిని అన్నా క్యాంటీన్ కు వినియోగించుకునేందుకు అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ఆర్థిక అంచనాలు రూపొందించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు స్తంభాల సెంటర్లో గతంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ భవనంలో సచివాలయం ఏర్పాటు చేశారని, దానిని షిఫ్ట్ చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని, కమిషనర్ బాపిరాజు తెలుపగా, దానిలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. గుడివాడలో గతంలో రెండు అన్న క్యాంటీన్లు ఉండేవని, ఒకదానిలో సచివాలయం ఏర్పాటై ఉందని, దాన్ని వేరేచోటికి షిఫ్ట్ చేయటకు చర్యలు తీసుకుంటున్నామని, ఉన్న వాటిని అన్న క్యాంటీన్ ఏర్పాటుకు అనువుగా అవసరమైన మరమ్మత్తులు చేపట్టకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కమిషనర్ బాలసుబ్రమణ్యం కలెక్టర్కు వివరించగా, అన్న క్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన ఫర్నిచర్ విద్యుత్ మరమ్మత్తులు చేపట్టుటకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

# పట్టుకొండలో వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలి

**• వినాయక చవితి ఉత్సవాలు 5 రోజులకి పెంచాలి**

**• పత్తికొండ గణేష్ ఉత్సవ కమిటిలి ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం అందజేత**

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : పత్తికొండ పట్టణం హెూసూరు బైపాస్ హంద్రీనీవా కాలవలో వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలనీ అలాగే వినాయక ఊరేగింపు ప్రతి సంవత్సరం మూడు రోజులకు జరిగే ఊరేగింపు ఈ సంవత్సరం నుంచి ఐదు రోజులకు పర్మిషన్ ఇవ్వాలని కోరరు. మంగళవారం నాడు పత్తికొండలోని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిమజ్జన స్థలంలో ఘాట్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే కొన్ని సంవత్సరాల నుండి పత్తికొండ పట్టణంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని వినాయక పండుగను వైభవంగా నిర్వహిస్తున్నామని అయితే వినాయక విగ్రహాలను ఊరేగింపు అనంతరం పట్టణ సమీపంలో హంద్రీనీవా కాలువ లో నిమజ్జనం చేస్తూ వస్తున్నామని అయితే హంద్రీనీవా కాలువలో నిమజ్జన సమయంలో ఎటువంటి ఘాట్ లేకపోవడంతో వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.





కొన్ని సందర్భాలలో భారీ విగ్రహాలు విరిగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రస్తుతం హంద్రీనీవా కాలువలో ఎటువంటి నీరు లేనందున అధికారులు తక్షణమే స్పందించి పట్టణ సమీపంలో హెరీసూరు బైపాస్ రహదారిలో ఉన్న హంద్రీనీవా కాలువ దగ్గర వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలని వినాయక విగ్రహాల నిమిజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కోరారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కండ ప్రముఖ వీర్రాజు బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం నరేష్ బిజెపి పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు ఓబీసీ మర్చ జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, రామాంజనేయులు,వివిధ వినాయక మండపాల కార్యదర్శులు చిన్న లింగమయ్య, బిటీ పవన్, ఆచారి, నవీన్, సుధాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### –మున్సిపల్ కమిషనర్ ను టిడిపి వీరభద్రారెడ్డి

పులివెందుల రూరల్ సూర్య వాస్తవం న్యూస్: పులివెందల మున్సిపాలిటీ కమిషనర్ రమణారెడ్డిని శుక్రవారం టిడిపి నాయకులు వీరభద్ర రెడ్డి , మైనార్టీ నాయకుడు జాఫర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకపోవడం జరిగింది. పేద ప్రజలు రూముల్లో ఉన్న వాళ్లకు గత ప్రభుత్వం 15% ఇంటి పన్నులు పెంచిన విషయం మరి ఈ కౌన్సిలర్లకు తెలియదా, అదేవిధంగా కొన్ని రోడ్లు గాని తాగడానికి నీళ్లు గాని దాని గురించి మున్సిపల్ కౌన్సిల్ సభలలో చర్చించరు, ప్రభుత్వం మారిందని బాధగా ఉందని చెప్పుకోవడానికి మాత్రమే మున్సిపల్ ఆఫీస్ లో మీటింగ్ పెట్టుకుని చెప్పుకోవడం జరుగుతోంది. అది వదిలేస్తే ఇక ఇప్పుడున్న కమిషనర్ మీద మాకు నమ్మకం ఉందని, గతంలో ఉన్నటువంటి కమిషనర్ నరసింహారెడ్డి ప్రజల గోడు పట్టదు ఆయన ఎప్పుడూ ముగ్గురు నాయకులు కనుసైగల్లో పనిచేసే వారిని , అందుకే పులివెందుల పనులన్నీ అలాగే ఉన్నాయి, ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాబట్టి విధులు నిర్వహిస్తున్నటువంటి కమిషనర్ ని గడచిన అయిదు ఏళ్లకు తర్వాత మేము మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చి కలవడం జరిగిందని, ప్రజలకు ఏదైనా చేయగలము అని నమ్మకంతో ఆయనను కలిసి మున్సిపాలిటీ సమస్యలు కొన్ని ఆయన దృష్టి తీసుకొని వెళ్లగా సానుకూలంగా స్పందించి కొద్ది వ్యవధి కాలంలోనే సమస్యలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పులివెందుల నుండి ప్రజలు కూడా ఏ సమస్య ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా పరిశీలించడానికి న్యాయమైన



కోరిక చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని, పులివెందుల మున్సిపాలిటీలో గత కమిషనర్ ఉన్నవాళ్లు జగనన్న గృహ నిర్మాణానికి 35000 ,25000 కట్టించిన దానికి కూడా జవాబు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని , మాజీ జిల్లా కార్యదర్శి వీరభద్ర రెడ్డి మైనారిటీ నాయకుడు జాఫర్ లు తెలిపారు.

# ఇసుక కుంభకోణం పై విచారణ జరిపించాలి

### –రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

కడప సూర్య వాస్తవం బ్యూరో : కడప రెవెన్యూ డివిజన్ వల్లూరు మండలం ఆదినిమ్మాయిపల్లి గ్రామం వద్ద ఆనకట్టకు ముందు ఇసుక మాఫియా అక్రమంగా 600 కోట్ల విలువ చేసే ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక మాఫియా దొంగతనం చేసిందని మంగళవారం కడప ఆర్డీఓకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి అనుమతులు తీసుకోకుండా వేలాది టిప్పర్లతో ఆధునిమయపల్లి ఆనకట్ట వద్ద ఇసుకను దొంగలించారని ఆ దొంగలను పట్టుకొని వాటిపై విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూడాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్డీవోకు వినతిపత్రం అందించడం జరిగిందని, దీనిపై ఆర్డిఓ వెంటనే స్పందించి ఈ కుంభకోణంపై ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. దొంగ చాటుగా అక్రమంగా తోలుకుంటున్న ఇసుక టిప్పర్ల కింద పడి ఆదినిమ్మాయ పల్లె గ్రామపంచాయతీలోని కొత్త గాలి వారి పల్లెకు చెందిన ఒక అమ్మాయి టిప్పర్ దూసుకెళ్లడంతో ఆ అమ్మాయి కాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని కొందరి లాభాల కోసం ఈ అమ్మాయి పెళ్లి కావాల్సిందేనా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని సంబంధిత అధికారులు వెంటనే ఇసుక మాఫియా పైన న్యాయవిచారణ జరిపించి అక్రమ ఇసుక తరలించిన వారిపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటి పై సమగ్ర విచారణ జరిపిస్తారని ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన కడవ ఆర్డీవో న్యాయ విచారణ కోసం ముగ్గురు



అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన వినతిపత్రంపై విచారణ జరుపుటకు ముగ్గురు అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ఆదినిమ్మాయపల్లె వద్ద జరిగిన అక్రమ ఇసుక తరలింపు పై చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మక్బూల్ బాషా సుబ్బరాయుడు లక్ష్మీదేవి రాయలసీమ ట్రేడ్ యూనియన్ నాయకులు సిద్ధరామయ్య, ఖాసిం, గంగన్న, అజయ్, రైతు సంఘం నాయకులు మునిరెడ్డి, ఓబులేసు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ 17వ విడత నిధులు విడుదల కార్యక్రమం

జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం: డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే 9.3 కోట్ల మంది రైతుల ఖాతాలో 20వేల కోట్లు జమ కార్యక్రమాన్ని మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు నందు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు నాగమనమ్మ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అదేవిధంగా బిజెపి నాయకులు మన్నే శ్రీనివాస్ రావు, జగ్గయ్యపేట అసెంబ్లీ కన్వీనర్, బొడ్డు మల్లికార్జున రావు, జగ్గయ్యపేట కో కన్వీనర్, కాకాని వెంకటేశ్వరరావు, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు, చేవూరు వెంకటాచారి, జగ్గయ్యపేట మండలం






అధ్యక్షులు రావూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ, ఓరుగంటి నరసింహా రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ దేవ భక్తుని. వివేకా నంద, బిజెపి స్టేట్ హెడ్, కోవెలమూడి వెంకటేశ్వరరావు, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు చేస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఎస్. ఎస్. నాగమనమ్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో 20 కోట్ల 64 లక్షల 94 రూపాయలు 1,03, 247 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, కెవికె సిబ్బంది పాల్గొనడం జరిగింది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

## రాయలసీమ

### కడప, అనంతపురం, చిత్తూరు

# కాంగ్రెస్ నేతలతో పలువురు భేటీ



వేంపల్లి, సూర్య వాస్తవం : హైదరాబాదులోని కాంగ్రెస్ నేతలతో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మరియు అనంతపురం డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వివరాల్లోకి వెళితే హైదరాబాదు ప్రగతి భవన్ లో మంగళవారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని,ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్.సాకే. శైలజానాథ్ ని కలిసిన అనంతపురం డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ పరంగా పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రశ్నార్థకం కావడం దురదృష్టకరం : తులసి రెడ్డి



వేంపల్లి , సూర్య వాస్తవం : మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం,చంద్ర బాబు,జగన్ ప్రభుత్వాల అసమర్థత ఇందుకు కారణం అని, పోలవరం బహుళార్థ సాధక జాతీయ ప్రాజెక్టు, కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి వుంటే ఎప్పుడో పూర్తయి వుండేదని డాక్టర్ ఎన్ తులసి రడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా సమాచారాన్ని తెలియజేస్తూ ఆలస్యం అమృతం విషం అన్నట్లు ఆలస్యం అయ్యేకొద్ది కొత్త సమస్యలు వచ్చాయి. కేంద్రం నిధులు ఇవ్వని కారణంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదు.ఈ కారణంగా అప్పర్ కాపర్ డ్యాం సకాలం లో పూర్తి కాలేదు. ఈ కారణంగా 2020 లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది.ప్రధాన డ్యాం కట్టాల్సిన స్థలంలో పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి.గైడ్ బండ్ కృంగి పోయింది. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక,ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించి వీలయినంత త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని తులసి రెడ్డి తెలిపారు.

# ఘనంగా ఎస్ నసీం భాను పదవీ విరమణ వీడ్కోలు సభ




పత్తికొండ , సూర్య వాస్తవం : 34 సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన ఎస్ నసీం భాను మంగళవారం నాడు రిటైర్మెంట్ పురస్కరించుకొని తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల ఎంఈఓ రమేష్, జడ్పీహెచ్ హై స్కూల్ హెడ్మాస్టర్ భ్రమరాంబ , ఎద్దులదొడ్డి హెడ్మాస్టర్ ఎం జాకీర్ హుస్సేన్ రిటైర్డ్ హెడ్మాస్టర్లు గాజుల లక్ష్మీనారాయణ, ఎం సాయుధ బేగం, సీనియర్ అసిస్టెంట్ సుశీల , జెడ్ పి హెచ్ గర్ల్స్ హై స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొని ఆమె చేసినటువంటి ఎనలేని సేవలను పొగుడుతూ కొనియాడారు. ఉపాధ్యాయ రంగంలో ఇలాంటి వారు ఉండడం వల్ల ఆ వృత్తికి వన్నెతెచ్చే విధంగా పని చేశారని వారు తెలియజేశారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం




అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : అనం తపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి ఘన స్వాగతం పలికరు అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు. నగరంలోనీ ప్రధాన వీధుల తెలుగుదేశం పార్టీ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ ముస్లిమ్ మైనారిటీ ఐ .ఎమ్. ఎమ్ మహబూబ్ బాషా , జాకీర్, శ్రీధర్, ముక్తియార్ టీడీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూపూడి, కిలేశపురం గ్రామాల్లో ఎన్డీఏ విజయోత్సవ వేడుకలు

## -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

ఇబ్రహీంపట్నం, సూర్యావాస్తవం: ఇబ్రహీంపట్నం మండలం జూపూడి, కిలేశపురం గ్రామాల్లో ఎన్డీఏ మహాకూటమి విజయోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవి బాధ్యతలు చేపట్టడంతో పాటు, మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు భారీ మెజార్టీతో గెలుపొందిన కారణంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో భారీగా అన్నదానం నిర్వహించారు. కేకులను కట్ చేసి అందరూ పంచుకున్నారు. జోడెడ్ల బండిపై ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు





తో ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజవర్గ ప్రజల ఆదరాభిమానాలు మరువలేనన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన విజయవాడ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం

## - రవాణాశాఖ అభివృద్ధికి కృషి చేద్దాం - మంత్రి యం. రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ, సూర్య వాస్తవం: శాఖపరంగా ప్రజలకు సేవలందించేందుకు మరెంత చేరువుగా అధికారులు ఉద్యోగులు ఉండాలని రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టబోయే ఎం రాంప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక రామవరప్పాడు రింగ్ సమీపంలోని కె హెూటల్ నందు మంగళవారం నాడు రవాణాశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా మంత్రి యం. రాంప్రసాద్ రెడ్డిని కలసి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించెదానిలో అధికారులు ఉద్యోగులతో కలసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాఖాపరంగా ప్రజలు కోరుకున్న సేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ముందుండలన్నారు. రవాణాశాఖ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించే విధంగా ఉన్నతాధికారులతో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు, నా గెలుపునకు ఉద్యోగులు పాత్ర ముఖ్యంగా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ రఘుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేసే దాంట్లో అధికారులు ఉద్యోగులు, సిబ్బంది ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం



ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరి, సహదక్షులు డి శ్రీనివాస్, కోశాధికారి యం ఆనంద్ కుమార్, జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, యం శ్రీనివాసరావు, పి లక్ష్మీకర్ రెడ్డి, సంఘ నాయకులు వి. రాకేష్ మధుకర్ బాబు,ఇ . రమాదేవి, బాలజ్యోతి,టి అనురాధ, కెవివి నాగ మురళి, విహెచ్ పైడిరాజు,ఎ బాలరాజు, ఎన్ నాగశంకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లర్ల కేసులో పలువురు అరెస్టు.. అదుపులో శాంతి భద్రతలు

మెదక్ సూర్య వాస్తవం: మెదక్ పట్టణంలో ఇరు వర్గాల్లో జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయని గొడవలకు కారణమైన ఒక వర్గానికి చెందిన 16 మందిని మరో వర్గానికి చెందిన 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని అన్నారు. రెండు వర్గాల మధ్య జరిగిన గొడవల కారణాంగా ఇతర జిల్లాల నుంచి పోలీస్ ఫోర్స్ తెప్పించి అంతా అదుపులోకి తెచ్చినట్టు తెలిపారు. సోషల్ మీడియా వేదిక అనగా వాట్సాప్, ట్విట్టర్,ఫేస్ బుక్ మొదలైన వాటి ద్వారా వచ్చే ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా ఉద్దేశ్యపూరకంగా సోషల్ మీడియాలో కానీ మరే ఇతర రకంగా గొడవలు పెట్టాలనుకుంటే వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని, సోషల్ మీడియా పై నిఘా నడుస్తున్న దని గొడవలకు కారణమైన ఎవరిని వదలమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని అలా కాదని ఎవరైనా తప్పుడు,



రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని, తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాద్యమాలు అయిన వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన,షేర్ చేసినా తగిన చర్యలు తప్పవని గొడవలకు సంబంధించిన అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామని చెప్పారు. ఇట్టి గొడవలపై సమగ్ర విచారణ జరుగుతున్నదని గొడవలకు కారణమైన ఎవరిని విడిచిపెట్టేది లేదని ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏమైనా అనుమానాలు ఉంటే సంబందిత అధికారులను సంప్రదించాలని అన్నారు.

# నైపుణ్యత పరీక్షలను ప్రారంభించిన ఆర్ జి 3. జి ఎం

కమాన్ పూర్( రామగిరి) సూర్య వాస్తవం: రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమ స్టేడియంలో ఇ.పి. ఆపరేటర్ ట్రెయినీ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఇ.పి.ఆపరేటర్ ట్రెయినీ (కేటగిరీ-5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను ఆర్.జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ప్రారంభించారు. అనంతరం పరీక్ష జరుగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు అనగా 18 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రామగుండం-2, రామగుండం-3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థులకు డ్రైవింగ్ నైపుణ్యతా ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని అన్నారు. అభ్యర్థులు పరీక్షలకు నిర్ధేశిత సమయంలో హాజరై తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ నైపుణ్యతా పరీక్షలలో అర్హత సాధించినవారు ఈ నెల 30వ తేదీన నిర్వహించే వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, కార్పొరేట్ పర్సనల్ డీజీఎం



విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డీజీఎం ఐ.ఈ కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ, అధికారులు కే.మారుతి, గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, వేణుగోపాల్, రాజేశం, జి.వి.వి. సత్యనారాయణ, లింగమూర్తి, జనార్ధన్ తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి

## - యాదవ సంఘం అధ్యక్షుడు ప్రతాప్

పామిడి, సూర్య న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, సత్య కుమార్ యాదవ్ ని మంగళవారం బిజెపి మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి యాదవ్ సంగం పామిడి మండల అధ్యక్షుడు ప్రతాప్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే బిజెపి టికెట్ దక్కించుకొని రాష్ట్ర చరిత్రలో ఎవరు ఊహించని విధంగా ఆరోగ్య శాఖ మంత్రి పదవి బాధ్యతలు తీసుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాదవ సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముద్దాయికి రిమాండ్- బంగారం స్వాధీనం

అన్నమయ్య, సూర్య వాస్తవం: రాయచోటి పట్టణంలో ఈనెల 9,10 తారీకులలో ఒంటరిగా రోడ్డుపై వెళుతున్న మహిళల మెడలో దొంగతనం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయమై సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో ఎస్సై భక్తవత్సలం, సిబ్బంది కొత్తపల్లి ఏరియాలో నివాసం ఉండే షేక్ మహమ్మద్ మోసిన్ (25సం) (తండ్రి) కరీం సాబ్ అను వ్యక్తిని అరెస్టు చేసి, రాయచోటి కోర్టు నందు హాజరు పరచగా, కోర్టు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ ను విధించడం జరిగినదని తెలుపడమైనది. అలాగే ముద్దాయి వద్ద 26 గ్రా” గొలుసు, 40 గ్రాములు కలిగిన 2 గొలుసులను స్వాధీన పరుచుకున్నామని, వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని, అలాగే దొంగతనానికి ఉపయోగించిన సుజుకి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలుపడమైనది. ఈ ఆపరేషన్ ప్రక్రియలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జీవితాలను మార్చేది విశ్వకర్మయోజన



పోరుమామిళ్ళ, సూర్య వాస్తవం: పేదవాని జీవితాన్ని మార్చి బంగారు భవిష్యత్తును అందించేది ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజనపథకమని భారతీయ స్టేట్ బ్యాంక్ రాజంపేట రీజినల్ మేనేజర్ పి.మురళీ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ళ పట్టణంలోని రంగసముద్రం స్టేట్ బ్యాంక్ నందు ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజనపథకం రుణం కొరకు లోను అప్లై చేసున్న లబ్ధిదారులకు, ఖాతాదారులకు అవగాహన సమావేశంనిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాని భవిష్యత్ కు బంగారు బాటలు వేసేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈపథకాన్ని తీసుకొచ్చారన్నారు.స్టేట్ బ్యాంక్ పరిధిలో దరకాస్తులుచేసుకు న్నవారికి లోన్లు మంజూరు చేసివారి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. లోన్లు తిరిగి సకాలంలో చెల్లిస్తే మరిన్ని లోన్లు ఇచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ముందుంటుందన్నారు. ఈకార్యక్ర మంలో స్టేట్ బ్యాంక్ రాజంపేట చీఫ్ మేనేజర్ జాఫర్ మోహిద్దీన్, రంగస ముద్ర స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ పీరయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టైలరింగ్ వృత్తిలో మహిళలు రాణించాలి

రైల్వే కోడూరు, సూర్య వాస్తవం: సమాజంలోని మహిళలు టైలరింగ్ శిక్షణ ద్వారా అభివృద్ధిలోకి రాణించవచ్చని గ్లోబల్ సర్వీస్ నిర్వహకుడు ప్రార్ధసారథి తెలిపారు. పట్టణంలో మంగళవారం గ్లోబల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. అదేవిధంగా వృత్తిలో అధునాతన నైపుణ్యత మెలకువలు నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే వందలాదిమంది మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, వారి అభ్యున్నతికి కృషి చేశామని ప్రార్ధసారధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ భావన, ట్రైనర్ పాలింకోట పద్మావతి తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తాత్కాలిక పూడికతీత పనులు నిర్వహించిన కొత్తపల్లి సర్పంచ్



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) : గత తెల్లవారుజామున మూడు గంటల నుండి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీరు నిలవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పట్టించుకునే అధికారులు లేకపోగా, పలుమార్లు సమస్య వివరించినా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో మంగళవారం మైదుకూరు రోడ్డు లోని హీరో హొండా షోరూం ప్రాంతాలలో వర్షపునీరు నిలవడం చేత సమస్య తెలుసుకొని తాత్కాలికంగా పూడికలు తీయించిన కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఇక్కడి ప్రజలు రోడ్లపై వర్షపు నీరు నిలవటం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న రోజుల్లో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, కొత్తపల్లి పంచాయతీనీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళతానని, ఇక పై మురుగునీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో 11వ వార్డు నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ

- టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి
- అభివృద్ధికి మంత్రి మండిపల్లి సుముఖం



రైల్వే కోడూరు, సూర్య వాస్తవం: రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సందర్భంలో తెలుగుదేశం పార్టీ రథసారథిగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జి కింగ్ మేకర్ ముక్కారూపానందరెడ్డి ఎట్టకేలకు మంగళవారం విజయవాడలోని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని స్థానిక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తో అభివృద్ధిపై ప్రత్యేక నిధులు కేటాయించాలని, అదేవిధంగా చాలా రోజులుగా ఆర్టీసీ బస్టాండ్ అదోగతిగా ఉన్న నేపథ్యంలో అభివృద్ధికి సహరిస్తానని మంత్రి చెప్పినట్లు ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో సస్యశ్యామలం చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తానని ముక్కా రూపానంద రెడ్డి విలేకరులకు తెలిపారు.

# మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

## -పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



ఇబ్రహీం పట్నం, సూర్యా వాస్తవం: ఎన్డీఏ మహాకూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం ఖాజమాన్యం 16వ వార్డులో టీడీపీ నాయకులు ఉప్పుతల గోపాలరావు మంగళవారం మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపికి ఘనస్వాగతం లభించింది. మహాకూటమి నేతలను ఆయన ఘనంగా అభినందించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి ఇబ్రహీంపట్నంలోని నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు కాదు ఇది సిసి రోడ్డే



**ఖాజీపేట, సూర్య వాస్తవం :** ఇదేదో చెరువు అనుకుంటే భ్రమలో పడినట్టే, ఇది మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజన వాడలో సిసి రోడ్ల పరిస్థితి వివరాల్లోకి వెళితే పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజనవాడలో చిన్నపాటి వర్షం పడిన కూడా రహదారులు నీటి కుంటలుగా మారుతున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు చెప్పిన ఎవరూ పట్టించుకోవడం లేదని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మా గ్రామం అభివృద్ధి చెందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరిని అడిగినా కూడా మన ప్రభుత్వం వస్తే మారుస్తామని ఒక పార్టీ వారేమొ మన ప్రభుత్వం వస్తే మారుస్తామని ఇంకో పార్టీ వారు ఇలా చెప్పడమే కానీ చేసింది ఏమీ లేదని గ్రామంలోని ప్రజలు మండి పడుతున్నారు. రహదారుల్లో ఈ విధంగా నీరు నిలబడితే దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని ఆ దోమలు వృద్ధి చెందడం వలన మా పిల్లలకు మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టి, మాకు న్యాయం చేస్తారని వారు కోరారు.

# పోరాటాలు చేస్తే ఫలితాలు అవే వస్తాయి : పోలిశెట్టి తేజ



ఇబ్రహీంపట్నం, సూర్యా వాస్తవం: ఎట్టకేలకు ఐదు సంవత్సరాల తర్వాత రావలసిన 24 కోట్ల సిఎస్ ఆర్ నిధులలో నాలుగు కోట్ల రూపాయలు మొదటి విడత నిధులు ప్రభుత్వం విడుదల చేసింది.. అలాగే 30 లక్షల రూపాయలు కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి కేటాయించారు. వీటిపిఎస్ కాలుష్య నివారణ చర్యల కోసం గత ఐదు సంవత్సరాలుగా పోరాటాలు చేసినందుకు కొంత ప్రతిఫలం దక్కిందని జనసేన నాయకులు పోలిశెట్టి తేజ సంతోషం వ్యక్తం చేశారు.. నిధులు వీలైనంత త్వరగా సద్వినియోగం చేసుకొని వెంటనే కాలుష్యం నివారణ చర్యలు చేపట్టాలని.. మిగిలిన 20 కోట్ల నిధులను కూడా విడుదల చేసే ప్రయత్నం చేయాలని పోలిశెట్టి తేజ కోరారు. తుమ్మలపాలెం గ్రామానికి 1.50 కోట్ల రూపాయలు కెనాల్ వంతెన నిర్మాణానికి కేటాయించాలని కోరారు. బూడిద లోడింగ్ విషయంలో కూడా స్థానికులకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా కాలుష్య నియత్రన పోరాట సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

# నృసింహా... నమో నమ:

## -స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ స్వామికి విశేష పూజలు



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): శ్రీ మహావిష్ణువుల వారి అవతారాలలో ఒకటైన శ్రీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని శ్రీ అవధూత దత్త పీఠం వారి ఆధ్వర్యంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం లోని ఉపాలయంలో వున్న శ్రీ సుదర్శన యోగ నరసింహస్వామి వారికి, సినీ హబ్ సమీపంలో ఉన్న లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో, మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వున్న పురాతన, మహిమాన్విత నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామివారికి విశేషంగా గోక్షీర, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు, అర్చన, హారతులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, (సూర్య వాస్తవం):అధికారులు, సిబ్బందిసమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని అన్ని శాఖలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఐడిఓసి లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును పరిశీలించారు. మొదటి విడతగా ఏర్పాటు చేసిన 100 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ద్వారా కలెక్టర్ కార్యాలయం వరకు సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక్క రోజు దాదాపు 429 యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ పొదుపు చేయాలనే లక్ష్యంతో ఐడిఓసి కార్యాలయంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, విడతల వారిగా అన్ని శాఖలకు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన అప్పనపల్లి గ్రామం టిడిపి నాయకులు



ఖాజీపేట, సూర్య వాస్తవం : మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ , ఏలూరు ఎంపీ పుట్టా.మహేష్ యాదవ్‌గా గెలుపొందిన సందర్భంగా మైదుకూరు మండల నాయకులు బీమయ్య, కృష్ణ కిషోర్ యాదవ్ చేపట్టిన తిరుమల పాదయాత్ర సందర్భంగా ఖాజీపేట మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్. ఓబులేసు యాదవ్, ఎస్.కటేష్ యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి వారు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని కలిసిన సివి సురేష్, తదితరులు




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆరవ సారి గెలుపొందిన నంద్యాల వరదరాజులరెడ్డిని మంగళవారం కామనూరులోని వారి స్వగృహము నందు కలసిన ప్రముఖ న్యాయవాది ఆర్యవైశ్య సంఘం సభ్యులు సి.వి.సురేష్ మరియు సి.వి.యస్.గ్రూప్ అధినేత సి.వి.సుబ్బారావు మరియు కన్స్యూమర్ ప్రోడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య వ్యాపారులు పెద్ద ఎత్తున విచ్చేసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైశ్య వ్యాపార సభ్యులు మీనా సత్యం, కట్టమూరి వెంకటేశ్వర్లు, సత్య ఐ టి సి , బాబు కట్టమూరి, తోటమ్ శెట్టి వాసు, సుంకు కిషోర్ , డొంతు శేషు, రత్నం శెట్టి, విజయ్, వెంకటేష్, సాయి మిట్ట, చేతన్ కోట, తులసి కిషోర్, హరనాథ్, లడ్డు మార్కెట్, ఎన్.వి.సుబ్బయ్య, పల్లా సురేష్, సుంకు సుబ్రమణ్యం,బచ్చు సత్యం, వంశీ, స్వస్తిక్ ధర్మ, యూనిబిక్ సురేష్, కోతస్ సుదర్శన్, దరిస విజయ్, కార్తీక్ సురేష్, మహేష్, విప్రో సురేంద్ర, దరిస సుబ్బారావు , సుమన్, ప్రసాద్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లను పరిశీలించిన కమిషనర్ అదితి సింగ్

తిరుపతి (సూర్య వాస్తవం): తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గతంలో నిర్వహణలో వుండి మూతబడిన అన్న క్యాంటీన్లను మంగళవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ పరిశీలించారు. ముఖ్యంగా తిరుపతి నగరంలో ఎంఆర్ పల్లి పంచాయతీ ఆఫీసు ముందర, అదేవిధంగా ఈ.ఎస్.ఐ హాస్పిటల్ ముందర, న్యూ బాలాజీ కాలనీలోను, అదేవిధంగా స్విమ్స్ సర్కిల్ వద్ద గతంలో ఏర్పాటు చేసి, అటు తరువాత ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించిన అన్నా క్యాంటీన్లను కమిషనర్ పరిశీలిస్తూ త్వరలో నూతన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందనే విషయాన్ని అధికారులకు తెలియజేస్తూ వాటి యొక్క స్థితిగతులను కమిషనర్ పరిశీలించడం జరిగింది. మూడు క్యాంటీన్లు ఖాళీగా వున్నాయని, స్విమ్స్ సర్కిల్ వద్దనున్న ప్రైవేట్ క్యాంటీన్ను త్వరలోనే ఖాళి చేయించి అన్న క్యాంటీన్ల నిర్వహణకు సిద్ధం చేయించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా బాలాజీ కాలనీలోని గార్బేజ్ సెంటర్ ను, ఎం ఆర్ పల్లి సర్కిల్ నుండి పంచాయతీ ఆఫీస్ వరకు డ్రైనేజీ వ్యవస్థను కమిషనర్ పరిశీలించి ఎప్పటికప్పుడు కాలువల్లో చెత్తను తొలగించాలని, కాలువల్లో చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలన్నారు. తిరుపతి పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతిరోజు చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి తమ సిబ్బందికి అందజేయాలని కొంతమంది ప్రజలకు కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలియజేయడం జరిగింది. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈ మహేష్, సానిటరీ సూపర్వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

# కురువలకు సముచిత స్థానం కల్పించాలి



కౌతాళం (సూర్య వాస్తవం): కర్నూలు జిల్లాల్లో ఉన్న కురువులకు తెలుగు దేశం పార్టీ సముచిత స్థానం కల్పించాలని కర్నూలు జిల్లా కురవ సంఘం సహాయ కార్యదర్శి , కౌతా ళం మండల అధ్యక్షులు కురువ వీరేష్ కోరారు.. మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురువలను నమ్మి రెండు ఎంపీ ఒక ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించిన చంద్రబాబుకు ముగ్గురుని గెలిపించి కానుకగా ఇచ్చామని అందుకు కురువులకు ఒక మంత్రి పదవి ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని హర్ష వ్యక్తం చేశారు... అలాగే కర్నూలు జిల్లాలో ఉన్న కురువులకు మా కర్నూలు జిల్లా కురవ సంఘం అధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్ప కు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవి ఇవ్వాలని అలాగే కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని వీళ్ళిద్దరూ పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ కోసం పోరాడుతున్నారని తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేశారని ఇలాంటి వాళ్లకు తప్పకుండా పదవి ఇవ్వాలని కోరుకుంటున్నాను... ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ రమేష్ కురువ శివకుమార్ అనిమేష్ బీరప్ప దేవేంద్ర రమేష్ వీరలింగ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో పలు చోట్ల కూలెంట్ పెయింట్లు వేయించిన టీటీడీ



తిరుమల జూన్ 18 (సూర్య వాస్తవం) : భక్తుల కాళ్లకు వేడి తగలకుండా చల్లదనం అందించే పెయింట్ల వినియోగం.టీటీడీ కొత్త ఈవోగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావు తిరుమలలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తిరుమలలోని అవసరమైన ప్రదేశాల్లో కూలెంట్ పెయింట్లు వేయించారు. తిరుమలలోని కొన్ని ప్రదేశాల్లో పాదరక్షలు ధరించి నడవడం నిషిద్ధం. అలాంటి ప్రదేశాల్లో భక్తుల కాళ్లకు వేడిమి తగలకుండా ఈ కూలెంట్ పెయింట్లు చల్లదనాన్ని అందిస్తాయి. ఇవాళ ఈవో శ్యామలరావు గోకులం విశ్రాంతి గృహంలో ఇంజినీరింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఇబ్బంది తొలగించేలా అవసరమైన ప్రాంతాల్లో కూలెంట్ పెయింట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈవో ఆదేశాలలతో తిరుమలలోని పలు ప్రదేశాలు కూలెంట్ పెయింట్లతో కొత్త రూపు సంతరించుకున్నాయి.

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ జూన్ 18 (సూర్య వాస్తవం) :రైతులకు తోడ్పాటు అందించేందుకు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ఏడాదిలో మూడు విడతలుగా ఆర్థిక సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం రూ.6 వేలు అందిస్తుండగా, ఒక్కో విడతలో రూ.2 వేల చొప్పున అందిస్తున్నారు. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ నేడు పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్ లోని తన నియోజకవర్గం వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో మోదీ ఈ నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20 వేల కోట్లు జమ చేశారు. 2019లో పీఎం కిసాన్ పథకం ప్రారంభించాక ఇప్పటివరకు 16 విడతల్లో నిధులు విడుదల చేశారు. ఇవాళ 17వ విడత నిధులు విడుదల చేశారు.




IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.